ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 08.04.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం - అసంఖ్యాకమైన ప్రజలకు ఆర్థిక సహాయం అందించి, సాధికారత కల్పించిందని - ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. దుబాయ్ యువరాజు షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ అల్ మఖ్తుమ్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు మన దేశంలో పర్యటిస్తారు.
3. మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఈరోజు నుండి పోషణ్ పక్వాడా 7వ సంచిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.
4. 2013 దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల కేసులో ఐదుగురికి ఉరిశిక్ష వేస్తూ NIA ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును - తెలంగాణ హైకోర్టు సమర్థించింది.

**PRADHAN MANTRI MUDRA YOJANA**

ప్రధానమంత్రి ముద్రా యోజన పథకం 2015 ఏప్రిల్ నెలలో ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు తన నివాసంలో ఈ పథకం లబ్దిదారులతో ముచ్చటించారు. ఈ పథకం ప్రజల జీవితాల్లో ఎలా మార్పులు తీసుకొచ్చిందో వివరిస్తూ… గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రజలకు ఈ పథకం సాధికారత కల్పించిందని, అసంఖ్యాకమైన జనులకు ఆర్థిక సహాయం అందించడానికి తమ తమ వృత్తి నైపుణ్యాలను ప్రదర్శించడానికి వీలు కల్పించిందని అన్నారు. యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మారేలా వారి సామర్థ్యాలను శక్తివంతం చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని మోదీ చెప్పారు.

**సౌండ్ బైట్ … ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

సంభాషణ సందర్భంగా ప్రధానమంత్రితో మాట్లాడిన లబ్దిదారులు తమ వ్యవస్థాపక అనుభవాలను పంచుకున్నారు. రాయ్ బరేలీకి చెందిన ఒక లబ్దిదారుడు – ఈ పథకం తన జీవితాన్ని పూర్తిగా మార్చి వేసిందని అన్నారు. భోపాల్ కు చెందిన మరొక లబ్దిదారుడు – ఈ పథకం తన ఉద్యోగాన్ని వదిలి, వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఆత్మ విశ్వాసం కల్పించిందని అన్నారు.

**NSD**

**CROWN PRINCE OF DUBAI**

దుబాయ్ యువరాజు, యూఏఈ ఉప ప్రధానమంత్రి, రక్షణ మంత్రి – షేక్ హమ్దాన్ బిన్ మహమ్మద్ అల్ మఖ్తుమ్ మన దేశంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం కొద్ది సేపటి క్రితం న్యూఢిల్లీ చేరుకున్నారు. కేంద్ర సహాయ మంత్రి సురేష్ గోపి యువరాజుకు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. దుబాయ్ యువరాజుగా అధికారిక హోదాలో భారతదేశానికి రావడం ఇది మొదటిసారి. ఆయనతో పాటు పలువురు మంత్రులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు, ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా వస్తోంది. యువరాజు గౌరవార్ధం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. యువరాజు షేక్ హమ్దాన్ - మన విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ తోను, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తోనూ సమావేశాలు జరుపుతారు.

**NSD**

**SITHARAMAN UK VISIT**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు నుంచి 13వ తేది వరకు ఆస్ట్రియాతో సహా యూరోప్ లో జరిపే ఆరు రోజుల అధికారిక పర్యటన కోసం నిన్న సాయంత్రం లండన్ చేరుకున్నారు . యూకేలోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి హీత్రూ విమానాశ్రయంలో మంత్రి కి స్వాగతం పలికినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలియజేసింది. ఈరోజు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (ఎల్ఎస్ఇ) భాగస్వామ్యంతో లండన్‌లోని భారత హైకమిషన్ చర్చాగోష్టిలో పాల్గొనడం ద్వారా సీతారామన్ తన యుకె పర్యటనను ప్రారంభించనున్నారు.

అనంతరం, రేపు ఆమె ఆర్థిక మంత్రి రాచెల్ రీవ్స్ తో భారత్-యుకె 13వ ఆర్థిక మంత్రుల స్థాయి సమావేశం జరుపుతారు.

**NSD**

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**POSHAN PAKHWADA**

ప్రజల్లో పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం చేసిన కృషిని తెలియజేస్తూ మహిళా, శిశు, సంక్షేమ శాఖ ఈరోజు నుండి పోషణ్ పక్వాడా 7వ సంచిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన ఈ పోషణ్ అభియాన్ కార్యక్రమం – గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార దశలో ఉన్న బాలికలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

## GUJARAT - AICC

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) 84వ జాతీయ మహాసభలు ఈరోజు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రారంభం కానున్నాయి. ఈరోజు మొదటి రోజు న, కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ భవనం లో జరగనుండగా , రేపు సబర్మతి రివర్‌ఫ్రంట్‌లో AICC సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ , కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , పార్టీల రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు , ఇతరులు పాల్గొంటారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రతీక గా నిలిచిన సబర్మతి ఆశ్రమంలో జరిగే ప్రార్థన సమావేశానికి

ఈరోజు సాయంత్రం పార్టీ నాయకులు, ప్రతినిధులు తరలివస్తారు. సబర్మతీ నది ఒడ్డున ఉన్న రివర్ ఫ్రంట్ ఈవెంట్ సెంటర్‌లో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతాయి. దేశ వ్యాప్తంగా 3,000 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్న జాతీయ మహాసభలు రేపు జరగనున్నాయి.

**NSD**

## TELANGANA-HC-BLAST CASE

2013 దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల కేసులో ఐదుగురికి ఉరిశిక్ష వేస్తూ NIA ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును - తెలంగాణ హైకోర్టు సమర్ధించింది. నిందితులు దాఖలు చేసిన అప్పీలును కోర్టు కొట్టి వేసింది. 2013 నాటి జంట పేలుళ్ళ కారణంగా 18 మంది మరణించ గా, 130 మందికి పైగా గాయపడ్డారు. జాతీయ దర్యాప్తు చట్టం ప్రకారం - ఉగ్రవాద కార్యకలాపాల కింద ఈ కేసును దర్యాప్తు చేసి , నిందితులలో 5 గురికి NIA ప్రత్యేక కోర్టు - ఉరి శిక్ష వేసింది. దీనిపై హైకోర్టులో అప్పీలు చేసుకోవటంతో వారి పిటిషన్లను కొట్టి వేసి , NIA ప్రత్యేక న్యాయస్థానం విధించిన శిక్షనే హైకోర్టు ఈరోజు ఖరారు చేసింది.

----MSL

**IMD**

రాజస్థాన్, సౌరాష్ట్ర, కచ్ లలోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పుల కారణంగా భారత వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ జారీ చేసింది. రాగల రెండు, మూడు రోజుల్లో హర్యానా, చండీఘడ్, పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్, పంజాబ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, విదర్భ, తూర్పు మధ్యప్రదేశ్ లలో వడగాల్పులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

**IPL CRICKET**

ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా ఈరోజు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగనున్న మొదటి మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ - లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. పంజాబ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ క్రికెట్ స్టేడియంలో జరిగే రెండవ మ్యాచ్ లో పంజాబ్

కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. కాగా, నిన్న రాత్రి ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ టీ20 క్రికెట్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 12 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌జట్టును ఓడించింది.

**NSD**

**SRI LANKA- POPULATION**

శ్రీలంక జనాభా 2.17 కోట్లకు చేరుకుందని నిన్న విడుదల చేసిన 2024 జనాభా గణన ద్వారా తెలుస్తోంది. గత 2012 జనాభా లెక్కలతో పోలిస్తే 14 లక్షలకు పైగా జనాభా పెరిగిందని జనాభా గణన, గణాంకాల శాఖ తెలిపింది.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 1 గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**PRADHAN MANTRI MUDRA YOJANA**

Prime Minister Narendra Modi today interacted with beneficiaries of the Pradhan Mantri Mudra Yojana at his residence, as the flagship scheme completed ten years since its launch in April 2015. The Prime Minister congratulated the beneficiaries, highlighting how the scheme has transformed lives by turning dreams into reality. He said the initiative has empowered those who were previously overlooked, and underlined that for the people of India, nothing is impossible. Mr Modi said that the Mudra Yojana was introduced to provide financial support to the countless individuals and enabling them to showcase their entrepreneurial skills. He highlighted that the scheme aims to empower youth of the country, making them self-reliant and confident, with the ability to become job creators rather than just job seekers.

**[S/B-PM ON MUDRA -19 SECS]**

During the interaction, the beneficiaries shared their entrepreneurial

experiences with the Prime Minister. One beneficiary from Rae Bareli said that the scheme has completely transformed her life. Another beneficiary from Bhopal said the scheme gave him confidence to leave his job and start a business.

**RAJADURAI DP-I 08.04.2025**

**DAY-DUBAI CROWN PRINCE**

Crown Prince of Dubai, Deputy Prime Minister and Minister of Defence of UAE, Sheikh Hamdan Bin Mohammed Al Maktoum today arrived in New Delhi on a two day visit to India. He was received by Minister of State Suresh Gopi at airport in the national capital. This would be his first official visit to India as the Crown Prince of Dubai. He will be accompanied by several Ministers, senior government officials and a high level business delegation.

Prime Minister Narendra Modi will host a working lunch for the Crown Prince this afternoon. The visiting dignitary will also hold meetings with External Affairs Minister Dr. S Jaishankar and Defence Minister Rajnath Singh.

Later in the evening, the Crown Prince will leave for Mumbai, where he will participate in a business round table with prominent business leaders from both sides. The interaction will strengthen India - UAE economic and commercial cooperation across traditional and futuristic areas. The traditionally strong bilateral relations enjoyed by India-UAE gained a new momentum when Prime Minister Narendra Modi visited UAE in 2015. This marked the beginning of a new Comprehensive and Strategic partnership between the two countries. Dubai has played an important role in India's commercial, cultural and people-to-people exchanges with the UAE. Majority of India's around 4.3 million diaspora in UAE reside and work in Dubai. The visit of the Crown Prince will further solidify the India-UAE Comprehensive Strategic Partnership and strengthen multifaceted ties with Dubai.

**POSHAN PAKHWADA**

The Ministry of Women and Child Development is celebrating the 7th edition of Poshan Pakhwada from today, reaffirming the government's commitment to tackling malnutrition across the country. Poshan Abhiyaan, the flagship initiative launched by Prime Minister Narendra Modi, aims to

improve nutritional outcomes for pregnant women, lactating mothers, adolescent girls, and children under six years of age.

**RAJADURAI : NIR DP-I 08.04.2025**
**TELANGANA-HC-BLAST CASE**

Telangana High Court today upheld the death sentences awarded to five convicts in the 2013 Dilsukhnagar twin bomb blasts case. The court also dismissed the petitions filed by the convicts. A special court of the National Investigation Agency (NIA) sentenced Yasin Bhatkal, Zia-ur-Rehman alias Waqas, Asadullah Akhtar alias Haddi, Tehseen Akhtar and Aizaz Shaikh to death for their roles in the twin blasts in which 18 people were killed and over 130 injured. The blasts occurred on 21st of February 21 in 2013, at Dilsukhnagar market in Hyderabad.

The first explosion occurred near a bus stop in the Malakpet police limits, followed by a second blast seconds later near the A-1 Mirchi Centre shop under the Saroornagar police station area. Among the victims was an unborn child. After registering FIRs, the ministry of home affairs transferred the two cases to the NIA for investigation. During the investigation, the NIA arrested two senior operatives of Indian Mujahaddin namely Ahmed Siddibappa Zaraar Alia's Yaseen Bhatkal and Asadullah Akhtar alias Haddi from Indo-Nepal border in August 2013. In March 2014, Tehseen Akhtar and Pakistani national Zia-ur-Rehman were arrested by Delhi Police in Rajasthan. Aizaz Shaikh, from Pune, was also held for his involvement in the conspiracy.

**<><><>M S Lakshmi, Hyderabad, MAIL, 1141 HRS**

**SJA NPII 07.04.2025**
**SITHARAMAN UK VISIT**

Finance Minister Nirmala Sitharaman arrived in London on Monday evening at the start of a six-day official tour of Europe from April 8-13, which will also cover Austria. The Ministry of Finance announced her arrival with a social media post after the Indian High Commissioner to the UK, Vikram Doraiswami, received the minister at Heathrow Airport.

Sitharaman is scheduled to kick-start her UK visit with an in-conversation session at the High Commission of India in London in partnership with the London School of Economics (LSE) on Tuesday. This will be followed by the 13th Ministerial Round of the India-UK Economic and Financial Dialogue (EFD) with her UK counterpart, Chancellor Rachel

Reeves, on Wednesday.

**<><><>SJA/PTI/0053 HRS**

**VISHNU::HK MP-I 08.04.2025**

**GUJARAT - AICC**

The 84th National Convention of the All India Congress Committee (AICC) will begin in Ahmedabad in Gujarat today. On the first day, the meeting of the Central Working Committee, the highest decision-making body of the Congress, will be held today at the Sardar Vallabhbhai Patel National Memorial in Ahmedabad, while the AICC session itself will be held at Sabarmati Riverfront tomorrow. Congress National President Mallikarjun Kharge, Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi, Congress Parliamentary Party Leader Sonia Gandhi, Chief Ministers of Congress-ruled states, State Presidents of states, and members of the Congress Working Committee will take part in the event. A report from our correspondent:

**(V/C-APARNA KHUNT)**

***"This will be Congress Party's second AICC session in Gujarat post-independence which is being held on the 100th anniversary of Mahatma Gandhi's party presidency and the 150th birth anniversary of Sardar Vallabhbhai Patel. During two days, the party leaders will brainstorm on several key issues of national polity and will also decide on a roadmap for the revival of the party. The slew of announcements regarding its organizational restructuring are likely to be made.***

***Later in the evening today, party leaders and delegates will gather for a prayer meeting at Sabarmati Ashram, the symbolic centre of Mahatma Gandhi's freedom movement. Cultural programme will also be held in the evening at the Riverfront Event Centre on the banks of the Sabarmati River. The national convention itself will be held tomorrow with more than 3,000 delegates expected to attend from across the country. Aparna Khunt//Akashvani News//Ahmedabad."***

**<><><> APARNA KHUNT/AHMEDABAD/MAIL/0606**

**SJA NP-II 07.04.2025**

**SRI LANKA- POPULATION**

Sri Lanka's population stands at 2.17 crore according to the 2024 census released on Monday. This represents an increase of more than 14 lakhs from the last census of 2012, the Census and Statistics Department

said. The Western province has the highest percentage with 28.1 of the population while the Northern with 5.3 remains the lowest among the nine provinces.

**<><><>SJA/PTI/0101 HRS**

**IMD**

The India Meteorological Department (IMD) has issued a red alert for the heatwave over some areas of Rajasthan, Saurashtra and Kutch today. The weather agency predicted heatwave conditions over Haryana, Chandigarh, West Madhya Pradesh, Gujarat, Punjab, West Uttar Pradesh, Vidarbha, and East Madhya Pradesh during the 2-3 days.

**VISHNU MP-II 08.04.2025**

**IPL T20 CRICKET**

In the IPL T20 Cricket, Royal Challengers Bengaluru (RCB) defeated Mumbai Indians by 12 runs at Wankhede Stadium in Mumbai last night. Chasing a target of 222, Mumbai managed to score only 209 for nine in their allotted 20 overs. For RCB, Krunal Pandya was the standout bowler, taking four wickets, including three in the final over of the match.

Earlier, after being put in to bat first, RCB posted a total of 221 for five in their 20 overs. Rajat Patidar played a captain’s knock, contributing 64 runs from just 32 deliveries. Patidar was named Player of the Match for his impactful performance.

Two matches are scheduled for today. The first match will see Kolkata Knight Riders take on Lucknow Super Giants at Eden Gardens in Kolkata, starting at 3:30 PM. While in the second match, Punjab Kings will lock horns with Chennai Super Kings at the Maharaja Yadavindra Singh International Cricket Stadium in Chandigarh. The match is set to begin at 7:30 PM.

**<><><> MANIK/NET/0556 HRS**